# ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



నిర్మల్ అర్బన్: బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, నాయకులు , సెయింట్ థామస్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న డీఈవో రవీందర్ రెడ్డి తదితరులు

**బహుముఖ ప్రజ్ఞాశాలి, భారత తొలి ఉప ప్రధాని, అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పలుచోట్ల బాయూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.**

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 5 : నిర్మల్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గండ్రంత్ ఈశ్వర్ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఏఈ హరి భువన్, కౌన్సిలర్లు పూదరి రాజేశ్వర్, లక్కాకుల నరహరి, తులసీనర్సాగౌడ్, బిట్లింగ్ నవీన్, ఆదుముల్ల పద్మాకర్, ఎడపెల్లి నరేందర్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**టీఎన్జీవో సంఘ భవనంలో..**

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 5: నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో సంఘ భవనంలో శుక్రవారం భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెల్మల ప్రభాకర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఉద్యోగ సంఘ నాయకులు రవికుమార్, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, యోగేష్, గంగాధర్, రాములు, రాజన్న, సుధాకర్ పాల్గొన్నారు.

**జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు కృషిచేయాలి**

బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలోని మూల్యాంకన కేంద్రం (స్పాట్)లో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి డీఈవో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ సిద్ద పద్మ, గజిటెడ్ హెచ్ఎంలు వెంకట రమణా రెడ్డి, శ్రీనివాస్, ఎస్జీఎఫ్ సెక్రటరీ వెంకట రమణారావు, నాయకులు యాటకారి సాయన్న, భోజన్న, మల్లారెడ్డి తదితరులున్నారు.

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్, ఏప్రిల్ 5: దిలావర్‌పూర్ మండల పరిషత్, తహసీల్, ఐకేపీ కార్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎంపీడీవో అరుణా రాణి, తహసీల్దార్ స్వాతి, ఆర్ఐ సంతోష్‌కుమార్, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఏపీఎం సులోచనా రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**సారంగాపూర్‌లో..**

సారంగాపూర్, ఏప్రిల్ 5: జామ్ బాలికల గురుకుల విద్యాలయం, సారంగాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, నాయకులు నర్సయ్య, నారాయణరెడ్డి, గంగన్న, లింగం, శ్రీనివాస్, ముత్యం, లస్మయ్య, నరేశ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**కుభీర్‌లో..**

కుభీర్, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు బాబూ జగ్జీవన్‌రాం చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ సత్యశీల, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

**ముధోల్‌లో..**

ముధోల్, ఏప్రిల్ 5 : ముధోల్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భోజారాం, భోజన్న, ఖాలీద్ పాటిల్, అబ్బయ్య, సాయిలు, నరేశ్ ఉన్నారు.

**ఖానాపూర్‌లో..**

ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 5: ఖానాపూర్ పట్టణంలో స్థానిక నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో భూక్యా జాన్సన్ నాయక్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజగంగన్న, ప్రదీప్, రామూనాయక్, గౌరీరాజు పాల్గొన్నారు.

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), ఏప్రిల్ 5: నర్సాపూర్(జీ) తహసీల్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి తహసీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ వేణుగోపాల్, సిబ్బంది ఉన్నారు.

సారంగాపూర్: జామ్ బాలికల గురుకులంలో జగ్జీవన్‌రాం జయంతిలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ముధోల్: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు; కుభీర్ : అంగన్‌వాడీ కేంద్రంలో నివాళులర్పిస్తున్న చిన్నారులు

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/s.Shriram Finance pvt. Ltd. Nirmal agreed to accord loan to Smt.Anugandula Rukmini S/o. A.Ramanaiah, R/o.H.No. 13-167/1, Vidyanagar, Khanapur Mandal, and Dist. Nirmal by mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my client company. if any person having any title, claim. or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections are raised afterwards shall be deemed to be 'waived' and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this notice.

**SCHEDULE PROPERTY**

The constructed house No.12-72, its admeasuring area: 661.50 Sq.fts equal to 73.5 Sq.yds equal to 61.45 Sq.mtrs, out of which with RCC roofed plinth area 229.50 Sq.fts.situated at Vidyanagar or Khanapur, Mandal, District Nirmal, within the limits of Registration-Sub. Dist.Khanapur and Registration Dist.Adilabad.

**North:** Nirmal to Khanapur R & B Road, **South:** House of Nampally Rajanna, **East:** House of Anugandula Naresh, **West:** House of Gampa Lachanna.

**Sd/- Dr.S.LINGAIAH,** Advocate
H.no.1-3-124/44, Gollapet Street
Nirmal town and District, Cell:9912604136

## గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 5: జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తొడసం శంభు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదివాసీ గిరిజన రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, గిరిజనులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని, జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9 నిర్మల్‌లో నిర్వహించే రాంజీగోండ్ వర్ధంతి సభకు పెద్ద ఎత్తున గిరిజలను తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, దేవేందర్, ముత్తన్న పాల్గొన్నారు.

## షీటీమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సారంగాపూర్, ఏప్రిల్ 5: మహిళలు షీటీమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కానిస్టేబుల్ రమాదేవి సూచించారు. శుక్రవారం జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు షీటీమ్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆపదలో ఉన్నా, పోకిరీలు అసభ్యంగా ప్రవర్తించినా 100 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఆన్‌లైన్ మోసాలు విచ్చలవిడిగా పెరిగి పోతున్నాయని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకు ఓపెన్ చేయవద్దని తెలిపారు. ఓటీపీల గురించి ఏ బ్యాంకూ ఫోన్ చేసి అడగదన్నారు. బాల్య వివాహాలు చేసుకోవద్దని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, కానిస్టేబుల్ రాధిక, హోంగార్డు రమాదేవి, ఉపాధ్యాయులు ప్రవళిక, స్వరూప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కానిస్టేబుల్ రమాదేవి

నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★**Wanted Agents, Associates** Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

**CHANGE OF NAME**

★**I, PEASARA SAI GNANESHWAR,** R/o. 1-64, New Sangvi Mamda, Adilabad, Nirmal-504 310, TS. Changed My Name as PICHARI SAI GNANESHWAR.
NT-328965

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# అటకెక్కిన ఆటలు

- అస్తవ్యస్తంగా గ్రామీణ క్రీడా ప్రాంగణాల నిర్వహణ
- జిల్లాలో నిరుపయోగంగా మారిన క్రీడా మైదానాలు

కుంటాల మండలం ఓలా గ్రామంలోని క్రీడా ప్రాంగణం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 5: గ్రామీణ యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల నిర్వహన అస్తవ్యంగా మారింది. జిల్లాలో 396 గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు ఆటలకు అక్కరకు రాకుండా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తున్నది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఒక్కో మైదానానికి రూ.5 లక్షల వరకు ఖర్చు చేశారు. పిల్లలు, యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఈ మైదానాలు ఏర్పాటు చేయగా ఆలక్ష్యం నీరు గారి పోయింది. క్రీడా మైదానాల్లో రన్నింగ్ ట్రాక్, జంపింగ్ తదితర కోర్టులు ఏర్పాటు చేశారు. కంచె, పూల మొక్కలు, గార్డెన్, ఉయ్యాలలు, సిమెంట్ బల్లలు, కుర్చీలు లైట్‌లు, మిషన్ భగీరథ ద్వారా నీటి వసతి కల్పించడంతో ప్రారంభంలో ఈ మైదానాల్లో సందడి కనిపించింది. కాని ప్రస్తుతం ఇది మూడు నాళ్లముచ్చటగానే మిగిలి పోయింది.

**నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలి**

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు ఆడుకోవడానికి వీలుగా అధికారులు చర్యలు తీసుకోవాలని క్రీడాకారులు కోరుతున్నారు. ప్రస్తుతం విద్యాసంవత్సరం మరో 15 రోజుల్లో మగియనుడగా ఎక్కడెక్కడో చదువుకునే వారు వేసవి సెలవులకు ఇంటికి రానున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో విద్యార్థులు, పిల్లలు, యువకులు తదితరులు ఆడుకోవడానికి వస్తారు. కొన్ని గ్రామాల్లో యువకులకు క్రీడల కిట్లను అందించారు. ఇందులో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నీస్, చదరంగం తదితర కిట్లను ఉచితంగా అందించినా ఎక్కడా ఆటలు ఆడిన దాఖాలాలు లేవు. ఇప్పటికైకా అధికారులు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా చర్యలు లీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**క్రీడలతో ఎంతో ప్రయోజనం**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరిగి మానసిక ప్రశాంతత కలుగుతుంది. మైదానాల్లో క్రీడలు ఆడేలా ప్రోత్సాహం అందించాలి. తల్లిదండ్రులు పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వకుండా ప్రతిరోజూ ఆటలు ఆడుకునేలా చూడాలి.

-భూమన్న, పీఈటీ (నిర్మల్)

**యువకులకు ఆటలు అవసరం**

యువకులకు ఆటలు ఎంతో అవసరం. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ హయాంలో రూ. 5 లక్షలతో క్రీడా మైదానాలు నిర్మంచారు. మైదానంలో ఆటలు ఆడుకోవడాని అవసరమైన కోర్టులు, నీటి సౌకర్యం, విద్యుత్ లైట్లు, వాకింగ్ ట్రాక్ నిర్మించారు. క్రీడా ప్రాంగణాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలి.

-గణేశ్, క్రీడాకారుడు(ఓల)

నిరుపయోగంగా ఉన్న క్రీడా పరికరాలు

## రోగులను మెరుగైన వైద్యం అందించాలి

ఉట్నూర్, ఏప్రిల్ 5 : రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వార్డులను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందులు, దవాఖాన రికార్డులు పరిశీలించారు. ఏజెన్సీ కేంద్రమైన దవాఖాన నిర్వహణ బాగుందని, మరింత పటిష్టంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట అధికారులు, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## ఉమ్రిలో కలెక్టర్ పర్యటన

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 5 : ఉమ్రి గ్రామాన్ని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. గ్రామంలో తాగునీటి సమస్యపై ఆరా తీశారు. దీంతో గ్రామస్తులు మిషన్ భగీరథ నీరు రెండు రోజులకోసారి వస్తున్నదని, అదికూడ ట్యాంకు నిండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అధికారులకు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెరువుకు సర్వే చేసి రిపోర్ట్ అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## 'మిషన్ భగీరథ' కార్మికుల వేతనాలు పెంచాలి

దిలావర్‌పూర్, ఏప్రిల్ 5: మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మాడెగాం గ్రామంలోని వాటర్ ట్రీట్‌ప్లాంట్ వద్ద తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వర్కర్లు విధులను బహిష్కరించి గేట్ వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు చెల్లించడంతోపాటు వారికి పీఎఫ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఏఈ జ్ఞానేశ్వర్, డిప్యూటీ మేనేజర్ ప్రసాద్, డీఈ గణేశ్ కార్మికుల సమక్షంలో చర్చలు జరిపారు. సమస్యలను నెల రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఇక్కడ కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

మాడెగాం వాటర్ ట్రీట్‌ప్లాంట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

## నిర్మల్ కళాకారిణికి డాక్టరేట్

డాక్టరేట్ అందుకున్న కూచిపూడి నృత్య శిక్షకురాలు నవ్య

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 5 : నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలోని స్వరూపిణి నృత్యకళాక్షేత్రం నిర్వాహకురాలు నవ్య కూచిపూడిలో డాక్టరేట్‌ను అందుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని యూనివర్సల్ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ ఇన్ అసోసియేషన్ హార్వర్డ్ యూనివర్సిటీ ఈ అవార్డును ప్రదానం చేసింది. నవ్య కూచిపూడి నృత్యంలో 19 సంవత్సరాలుగా ప్రదర్శనలు ఇస్తున్నారు. ఐదు సంవత్సరాలుగా చిన్నారులకు కూచిపూడిలో శిక్షణ ఇస్తూ ప్రదరన్సలు చేయించి రాష్ట్ర, జాతీయ, గిన్నీస్ రికార్డులు, అవార్డులు అందుకున్నారు. ఈమె ప్రతిభను గుర్తించిన యూనివర్సిటీ వారు ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. డాక్టరేట్ అందుకున్న నవ్యను పట్టణ వాసులు, కూచిపూడి నృత్య శిక్షకులు అభినందించారు.

## తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు

చేతి పంపునకు మరమ్మతులు చేస్తున్న మెకానిక్

దస్తురాబాద్, ఏప్రిల్ 5 : గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.శుక్రవారం ఎర్రగుంటలో చేతిపంపునకు, మున్యాల తండాలో లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పైపులైనుకు మరమ్మతులు చేయించారు.

## భానుడి ఉగ్రరూపం

దస్తురాబాద్, ఏప్రిల్ 5 : భానుడు రోజు రోజుకూ ఉగ్రరూపాన్ని చూపిస్తున్నాడు. శుక్రవారం దస్తురాబాద్ మండలంలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు ఉక్కిబిక్కిరయ్యారు.ఉదయం 8 నుంచి సాయంత్రం 6 దాటినా ఎండ తీవ్రత తగ్గకపోవడంతో మండలంలోని ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఎండలో బయటకు వెళ్లేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్యులు సూచిస్తున్నారు.

## యువకుడి రక్తదానం

భైంసా, ఏప్రిల్, 5 : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో నిండు గర్భిణి ప్రసవం కోసం రాగా వైద్య పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉందని, రక్తం అవసరమని డా. కాశీనాథ్ తెలిపారు. ఈ విషయమై బ్లడ్ గ్రూప్‌లో పోస్ట్ చేయడంతో స్పందించిన దుర్గేశ్ వెంటనే దవాఖానకు వచ్చి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను లువురు అభినందించారు.

## నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు దీక్ష

భైంసా, ఏప్రిల్ 5 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు దీక్ష చేపట్టనున్నట్లు ముధోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రమాదేవి, లోలం శ్యాంసుందర్, విలాస్ గాదేవార్, డా.కిరణ్ కొమ్రేవార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా కేంద్రంలో..

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 5 :బీఆర్ఎస్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం ఉదయం 10 గంటలకు నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదురుగా కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా రైతు దీక్షను నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులకు అండగా నిలువాలని కోరారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బాసర, ఏప్రిల్ 5 : బాసరలోని గోదావరి రైల్వే బ్రిడ్జి వద్ద శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతదేహానికి 40 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఎడమ భుజంపై కాలానాయక్ అని రాసి ఉందని, బ్లూకలర్ నైట్ ప్యాంట్, తెల్లని బనియన్‌తో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని భైంసా ఏరియా దవాఖానకు తరలించామని చెప్పారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే బాసర పోలీస్‌స్టేషన్, లేదా 8712659540 సెల్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి

బాసర, ఏప్రిల్ 5 : బాసర సరస్వతీ అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి శివలింగయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తన కుమారుడికి అక్షరాభ్యాసం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ అధికారులు సత్కరించారు. గతంలో ఈయన నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా సేవలందించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కల్లూరులో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఐడీసీ మాజీ చైర్మన్ వేణుగోపాలాచారి

కుంటాల, ఏప్రిల్ 5 : కల్లూరు గ్రామానికి చెందిన గుద్దేటి గంగాధర్, గుద్దేటి నర్సయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం ఐడీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు వేణుగోపాలాచారి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇక్కడ నాయకులు ధర్మాగౌడ్, నర్సారెడ్డి ఉన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

పెంబి, ఏప్రిల్ 5: అక్రమంగా మద్యం విక్రయించినా, సరఫరా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. శుక్రవారం పెంబితాండలో బెల్ట్ షాప్‌పై దాడి చేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒకరి నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.